అంకితము

సీ॥ ఆంధ్రజాతీయ వి • ద్యాభిమానుల కాక
రంబు బందరు కాపు • రంబుగాగ
తివిరి మా "ఆంధ్ర జా • తీయ కళాశాల"
నెలమిఁబోషించుటే • వృత్తిగాగ
జాతీయవిద్యా ప్ర • చారార్థమై "భిక్ష"
మడుగుటే గౌరవ ప్రా • ద్యమముగాగ
స్వార్థపరిత్యాగి • యై లోకసంగ్రహా
ర్థంబు జీవించుటే • వ్రతముగాగ

గీ॥ వలరి జాతీయవిద్యాల • యార్థమవని
రక్తపుంబొట్లురాల్చి స్వ • ర్గస్థులైన
ప్రభులు కోపల్లె హనుమంత • రావుగారి
కంకితమొనర్తు గురువు నా • కావునందు॥

గ్రంథకర్త.

జన్మభూమి

జన్మభూమి జననీ
ధర్మభూమి జననీ
కర్మభూమి జననీ
    జయవిశ్వతారిణీ।
ధీర రామచంద్రతుల్య
వీరఘలు నాథభీష్మ
మాధవాది ధర్మప్రతి
        జన్మధారిణీ,
        జయ జన్మధారిణీ, జన్మభూమి—
ఆత్మనాథకాష్ఠవహ్ని
మధ్యజంఘితాత్మప్రతి
శాంధదగ్ధ దివ్యదేహ
        భాస్వరూపిణీ
        జయభాస్వరూపిణీ, జన్మభూమి:—
విపులసస్యదాయినీ! సు
మధుర దివ్యవరఘు నీవు
శీఘ్ర నీత సర్వలోక
      శ్యామలావనీ!
      జయశ్యామలావనీ! జన్మభూమి:—
సంచితాత్మ సంవిదచ్ఛ
దీపరతీ తన్యకళ
ధీదరిద్రజనవితాన
          జగదుద్ధారిణీ
జయజగదుద్ధారిణీ
      జన్మభూమి జననీ
      ధర్మభూమిజననీ
      కర్మభూమి జననీ
      జయవిశ్వతారిణీ"

స్వర్గారోహణము

మా మిత్రరత్నమగు శ్రీ కోపల్లి హనుమంతరావు 42 సంవత్సరములు ముగిసీ ముగియక పూర్వమే తమ ఐహికయాత్రను బూర్తి చేసికొని, కడచిన గురువారము 2-2-22 మధ్యాహ్నము గం 1-20 నిమిషములకు స్వర్గారోహణము గావించెను. ఈశ్వరేచ్ఛను శాంతముతో నైకొనవలసియున్నను, మా హృదయదౌర్బల్యముచే మనమున దుఃఖజ్వాల లెగసిపోవుచున్నవి. ఈ ఘోర వార్తను దెలుపుటకంటె బ్రస్తుత మెక్కుడు వ్రాయజాలము. మానవునకు విధింపబడిన శతమానములోనర్ధాయుష్యమైనను బూర్తి కాకమునుపే, మృత్యువు పాలబడుట బహుక్రూరము. అందులో తమ సర్వస్వమును లోకసంగ్రహార్థ మర్పించి, స్వధర్మనిష్ఠా గరిష్ఠులైన చరితార్థులు తరుణవయస్సునందే నిర్గమించుట భారతవర్షముయొక్క దురదృష్టముగాక మరియేమి? హనుమంతరావుయొక్క శక్తిసామర్థ్యములను, సుగుణగణములను, వేయిగ బ్రశంసించిన ఆంధ్రసోదరులను బరిహసించినట్లగును, ఆంధ్రభూమియందు విద్యాధికమండలిలో వారి ప్రతిభ నెఱిగి, విస్మయచిత్తులు కానివారు లేరు. అంతరంగముల జొచ్చు సూక్ష్మదృష్టియు, సాహిత్యమర్మములను బరికించు రసజ్ఞతయు, ప్రకృతి సౌందర్యలహరియం దోలలాడు భావపిపాసయు, దర్శనశాస్త్రముననెట్టిపరిజ్ఞానమునైన నామూలాగ్రముగ గ్రహింపగల మేధాశక్తియు, శ్రోతల హృదయకవాటములను దెరచి రసోదయమును గావింపగల ప్రసంగనైపుణియు, ఎట్టికఠిన పరిస్థితుల నెదుర్కొనినను జంకక కర్తవ్యమును సాధింపగల పూనికయు, ఎట్టిఘనకార్యములను భుజస్కంధములపై వేసికొని మోయుచున్నను విశ్రాంతినిగోరని కార్యాసక్తియు, ఆత్మవిస్మృతియందు శ్లాఘ్య

సాఫల్యమును బొందగల వినయసంపత్తియు, నీపుత్రిరత్నమును ఆంధ్రమండ
లమునకు శిరోమణిగ సమర్పించు. ప్రతివిద్యాధికునకును న్యాయవాదవృత్తియే
శరణ్యమగుచున్న దినములలో, నీత్యాగశీలుడు తన హృదయ వంశీగానము
నాలించి, జాతీయ స్వధర్మసేవానిరతుడై, ఆంధ్రజాతీయ కళాశాలను నెల
కొల్పి, పాలించి, పోషించి, సర్వాంగసుందరముగజేసి, ఆంధ్రులపాలిటి
కల్పతరువుగ బ్రసాదించిపోయెను. దేశమున ననేకోద్యమములు పుట్టుచు
న్నవి, గిట్టుచున్నవి, అనేకవ్యవస్థలు ఉద్భవించినవి. ఏక్రొత్త ప్రయత్న ముద
యించినను, దానివేగమున గొట్టుకొనిపోయి, అయ్యది స్తంభించుటతోడనే,
చల్లబడుట తరుణవయస్కుల యుత్సాహలక్షణము. కాని, స్వదేశసందేశ
మును గైకొనిన నాటనుండియు తాను పరమపదించువరకు పదునైదు సంవత్స
రములు విశ్రాంతి నెరుగని దీక్షతో, విసువుచెందని పూనికతో, పట్టువిడు
వని సంకల్పబలముతో, చల్లారని ఉత్సాహవేంద్రముతో, మందగించని నిర్మల
దృష్టితో, జాతీయవిద్యాపతాకమును చేబూని, ఆంధ్రుల యశశ్చంద్రికలను
భారతవర్షముయొక్క దశకోణములయందు వెదజల్లెను. పరిహాసములకు
పాలయినను గోపము చెందలేదు. అగౌరవములకు గురియైనను, దిగులు చెంద
లేదు. రాళ్లను కరగించెను. లోభులను సయితము దానశీలురనుగ జేయ
గల్గెను. విపక్షులను సముఖులనుగ మార్చగలిగెను. ఇంతకు అధికారబలములేదు,
శాసనపు టొత్తిడిలేదు. కేవలము విశ్వాసమే వీనివిజయమునకు మూలము.
స్వదేశానురాగమునందు విశ్వాసము, భారతభానూదయమునందు విశ్వాసము,
సత్యకర్మయందు విశ్వాసము, భావికాలమునందు విశ్వాసము — ఈవిశ్వాసమే,
ఈకార్యదీక్షాపరునకు పదునైదు సంవత్సరములు వజ్రకవచమై ధర్మయోధుని
పగిది, కర్మక్షేత్రమునందే ప్రాణములు విడచి కృతార్థుడగునట్లు చేయగలి
గెను. వీని సేవానిరతిని కేవల మంకగణితములో లెక్కించినను, దానిఘనత
తగ్గదు. ఒక్కచేతితో ఆరులక్షల రూప్యములను సమకూర్చి, ముప్పది యొక

రముల ఆరామము, కళాభవనములు, చిత్రశాల, యంత్రాగారము, గ్రంథ భాండారము, ఉపాధ్యాయుల యిండ్లు, విద్యార్థుల వసతిగృహములు, మగ్గాలశాలలు—ప్రతిష్ఠించి, పెంచి దినదిన ప్రవర్ధమానముగ చేయగలిగెను. ఈపదునైదు సంవత్సరములును వానికింకొక చింతలేదు. ఇంకొక ధ్యానములేదు మరియొక కర్మలేదు. ఏమిచేసినను, ఏమి సంభాషించినను, ఏదివ్రాసినను, ఎక్కడకు బోయినను జాతీయకళాశాలాక్షేమమే వాని హృదయాధనముగ గాపాడుచుండెను. తన సంసారము యొక్క, తన స్నేహబృందముయొక్క, తన సంఘముయొక్క, తన దేశముయొక్క సకల ప్రవృత్తులను శామిత్యాగము లను, జాతీయకళాశాల యందు కేంద్రీకరించునట్లుచేసి ఆనందించుటయే వాని వ్రతము. ఇంత స్వల్పవయస్సులో నింత ఘనకార్యమొనర్చి ఆంధ్రుల పురుష ప్రయత్నమునకు అతులమైన వన్నె దిద్దెను- ఆంధ్రులెట్టి సోదరునకు కృతజ్ఞతను జూపగలరు? వానికి వేరు స్మరణచిహ్నము అవసరములేదు- చిత్రపటములను నిర్మింపనక్కరలేదు- స్వహస్తములతో తన మందిరమును తాను నిర్మించుకొని దివికేగెను. ఆకళాశాలయొక్క ప్రతియిసుక రేణువునందు ప్రతివృక్షమునందు, ప్రతిశిలయందు, ప్రతిశాఖయందు, ప్రతియేర్పాటునందు, వానిత్యాగమును, వానిఆత్మదీప్తియు మూర్తీభవించియున్నవి. ఇట్టి సంస్థనుత్పత్తిచేసినవానికి మరణమెక్కడ? కాయము క్షణభంగురము. ఆత్మ చిరస్థాయిగానె జాతీయకళాశాలయందు నిత్యనివాస మేర్పరచుకొనినది. పదునైదు వర్షములు తమ సర్వశక్తులను మనకై ధారపోసిన యీస్వదేశప్రియునకు సోదరులమైన మనమెట్టి కృతజ్ఞతను జూపగలము? మనమేమిచేసి వాని ఋణము తీర్చుకొనగలము? వాని యిరువురు శిశువులను భార్యను బోషించు భారము మనకొప్పగించి పోలేదు. వాని వృద్ధ జననీజనకుల నోదార్చవలసిన విధిని మనపై వేయలేదు. 'కళాశాలనెట్లు పోషించి పాలించుకొనెదరో' యను హృదయావేదనను తనసోదరదేశీయు లెల్లరకు వదిలి వెడలెను. కళా

కాలము శైశావస్థ గడచినది. ప్రారంభకష్టములన్నియు తానే భరించి, పుత గాత్రుడై తల్లి యంకమునజేరెను. కళాశాలను పెంచి, పెద్దచేసి, సర్వాంగ సుందరముగావించి, పాలించుకొనుడని మనచేతిలో పెట్టిపోయెను. తానుపడినది కష్టము, మనకిచ్చిపోయినది ఫలము. ఈఫలము ననుభవించుటకు మనము దగుదుమా?

ఈయుదారచరితుని, ఈగభీరభావవిదుని, ఈకోమలవిశ్వాసిని, ఈకర్మయోగుని దివ్యరూపము సన్నిహితులకింతలో గోచరము కాజాలదు. కాలము గడచినకొలదియు, దృష్టి నిర్మలమైనకొలదియు, నీ తేజమును వీక్షింప గలశక్తి వికసించును. ప్రస్తుతము కారుమబ్బు లల్లుకొనియున్నవి. గురువారము 7 గంటలకు ఆశోకవనమున చితానల జ్వాలలు పైకెగయుచున్నప్పుడు చుట్టును ఆవరించియున్న అంధకారము దట్టమగుచుండ, ఆమృత్యుఛాయలో అయిదు వందలమంది కళాశాల విద్యార్థులును, అధ్యాపకులును, బాష్పాంబువులు రాల్చుచు, దిక్కులేని పక్షులవలె జూచుచుండినపగిది, వియోగాగ్నిచే దహించుకొనిపోవుచున్న మాహృదయ పరితాపమును భరింప జాలక, కొన్ని వేడిఅశ్రువులను రాల్చితిమి. వాని పసికూనలకును, వృద్ధులైన తలిదండ్రులకును, దిక్కులేని కళాశాల విద్యార్థులకును విధాత చిత్తశాంతి నొసగుగాక! ఓం. శాంతి శ్శాంతి శ్శాంతిః.

4-3-22 కృష్ణాపత్రిక నుండి పునర్ముద్రితము.



జన్మభూమి.

పరివేదన.

గీ॥ అరయ నాధ్యాత్మికాచార • సాస్యములకుఁ
బుట్టయని పూర్వమున లోక • పూజ్యమగుచుఁ
బరఁగిన స్వదేశ మిష్ట ధః • పతితమయ్యె
ననుచు స్మృతివచ్చి వేదన • యతిశయించె॥

సీ॥ "సర్వభూతహితాయ • చ" యనియే దేశను
ధీకృత శాస్త్రములు • దెలుపుచుండె।
మానవ పరిణామ • మసృణ తేజముననే
దేశంబు పూర్ణప్ర • కాశమందె।
సంహారమది ధర్మ • సంస్థమై యేభూమిఁ
బ్రకృతి వికాసార్థ ? వంతమయ్యె।
కృష్ణపార్థులను సృ • ష్టించు కవిబ్రహ్మ
లేభూమియందుజ • న్మించినారొ।
గీ॥ ప్రకృతి సౌందర్య సంపూర్ణ • లక్ష్మికేవ
సుంధరాదేవి తానయ్యె • శోభఁగనెను
అట్టి మాజన్మభూమి నే • డిట్టులయ్యె
ననుచు స్మృతివచ్చి వేదన • యతిశయించె॥

సీ॥ ఆనాటిలోక స • త్యపరివర్తనఁ గన్న
నాత్మానమోదంబ • యతిశయించు।
నానాటి విశ్వవి • ద్యాల యౌన్నత్యంబుఁ
దలఁచిన మేనెల్లఁ • బులకరించు।
నానాటి రత్న ధ • ర్మామధాలయముల
స్మరియింతుమేని యై • శ్వర్యమొదవు।
నానాటి రాష్ట్రి మ • హాసభా కార్యక్రి
యము దలంచినను తో • మనుజ నించు।

గీ॥ భారతీయ కళాతత్వ • భాసురైన
నాటి సంస్థల దలఁప సం • తసము యొదవు।
అకట దౌర్భాగ్య దేవత • కాలయముగు
నేటిదుస్థితి గాంచి క • న్నీరుఁగార్తు॥

సీ॥ భీకరులైన మేటియరి • వీరులఁగోటను మీాటఁజాలున
స్తోకబలాఢ్యులైన ని • జ సూనులపో షణకిందనుండియెం
తో కళ కాంతులం గలిగి • యొప్పెడు సాధ్వివి కావటమ్మ అ
య్యో కడకీవు జేలవయి • యూరక చింతిలనేల నమ్మరో॥

గీ॥ కల్పవృక్షము వలెమున్ను • గామధేనువు
పాడిపంటల నిచ్చి సం • పదలొసంగి
మాదుపూర్వుల జగతి మ • ర్యాదనిల్పి
అకట నిర్భాగ్యవయితె నే • డార్యజనని॥

పూర్వ ప్రశస్త్యము.

గీ॥ సకలదిశగ్ధ్రే పండిత • సభలయందు
జ్ఞానసామ్రాజ్యసింహా సన • చండపీఠి
కాధిపత్యంబు వహియించి • యలరిపేరుఁ
బ్రతిభ గాంచెను మున్ను మా • భరతభూమి॥

సీ॥ కన్న సంతానంబుఁ గాఁ • జూచిప్రజలకుఁ
జనకులై నృపులు రా • జ్యములుసేయ।
నరసి యన్యోన్య స • హాయంబునర్చక
ప్రజలువర్ధిల్లి సం • పదలు పొరిది।
కాశ్యపీదేవి స • స్యశ్యామల సతంబుఁ
బాడిపంట లొసంగి • ప్రజలఁదనుప।
బ్రహ్మవిజ్ఞాన పుం • భావులు భూసురుల్
భక్తియు జ్ఞానంబుఁ • ప్రజల కొసఁగ।

గీ॥ సత్యమేసర్వ జగముల • జయమునంద
ధర్మదేవత నాల్గు పా • దముల నడువ
ధరణి స్వర్గ సమానమై • తనరి "ధర్మ
వర్ధ" నియటంచు నుతికెక్కె • భరతభూమి॥

సీ॥ "సత్యమేవ జయతే" • "సత్యంవద యటంచు
వర్తిలివర్ధిల్లు • ప్రజలఁగలిగి
సర్వభూతంబుల • సమతనారసిలోక
హితము గావించెడు • మతముగలిగి।

ధర్మసంస్థాపనా • ర్థము జీవనముసేయు
పరమపుణ్యాత్ములు • ప్రతతిఁగలిగి।
జగదనుకూల ప్ర • శస్త భుక్తిదములై
ఘనములౌ సత్యమా • ర్గములఁగలిగి।
గీ॥ జాతిభేదాది బుద్ధి సం • జనిత పాప
తిమిర భంజన సంవి ద • ర్యమ మరీచి
వీచికా శ్రీపునీత స • ద్విద్యఁగలిగి
దివ్యమై తేజరిల్లె స్వ • దేశమాత॥

సీ॥ అదియేమి? యద్దిరా • మా స్త్రీగ్నిఁగాలుచు
న్నట్టిరావణుని కా • ష్ఠాగ్నిభూమి।
అదియేమి? యద్ది మ • హా భీముఁడుగ్రుఁడై
యాసుయోధనుఁగూల్చి • నట్టిచోటు।
అదియేమి? యద్ది ప్ర • హ్లాదునెంచినవాని
యానృసింహాము చీల్చి • నట్టియవని।
అదియేమి? యద్ది మా • హా కృష్ణుఁడానర
కాసురు ఖండించి • నట్టి యవని
గీ॥ అదియునిదియేమి? యననేల • యార్యధర్మ
ఖడ్గమోహాగ్నిఁ బడిసర్వ • కలుషములును
భస్మమైనట్టి ధాత్రియీ • భరతభూమి
సత్యముంగన్నతల్లి మా • జన్మభూమి॥

సీ॥ దుర్భిక్షపీడనఁ • ద్రోలఁగఁజేయుటకాని
యఘవృద్ధికారకు • లగుట లేదు।
కరువులరైతుల • నరసిప్రోచుటకాని
పన్నుఁదెండని వెంటఁ • బడుట లేదు।

ప్రజలకోర్కెలం దీర్పం • బ్రాకులాడుటకాని
యడిగినం “బామ్ముపా • మ్మ” నుటలేదు ।
ధర్మతత్త్వమెఱింగిం • దలంచుచున్నడుంగాని
ఘనులదండించు పో • కడలు లేవు ॥

గీ॥ ప్రజలం బోషించిరే కాని • ప్రజల బాధ్య
తవిడనాడి యెన్నండు రాజ • ధర్మమెట్టి
వానిం దగ్గింపలేదు పూ • ర్వమున నృపులు
భర్త్రలై దేవనిభులౌచు • వరలినారు ॥

మ॥ మునుస్వర్గంబును చూడమించి చతురం • భోరాశిపర్యంత భూ
మిని శాసించి యనాదిసత్యయుగ గం • భీరాచ్ఛవైశిష్ట్యల
క్ష్మిం గాపాడిన ధర్మదుర్గమిది గం • భీరోన్నతిం గీర్తిం గాం
దిన రాజ్యేశ్వరి పాపకాలగతిచే • నేడిట్లు నిద్రించెడున్ ।

గీ॥ అద్దిరయొకనాడు కలదు మా • యార్యజనని
కరఘరట్ట విఘట్టితాం • గ కయొయగుచు
నా యధర్మపిశాచి బా • ష్పాళిం దుడుచు
కొనుచు ధర్మదేవతకు బ్రమొ • క్కినదినంబు ॥



ప్రస్తుతస్థితి.

సీ॥ ఈశ్వరదత్తమ • హీభాగములనొక
రొక్కరే కొనిరి యీ • యుర్విదామె।
వలయుదానికి వేయి • పదిరెట్లుకొనిధన
స్వాములు దుర్భర • వ్యాఘ్రులైరి।
కష్టజీవులకు ర • క్తంపుఁబొట్టు రాల్చుట
త్రోఁడనే యాయువు • తొలఁగిపోవు।
నఘువృద్ధిదాస్యమో • హాంధకారమునఁదుఁ
దికమకల్వడుచు ని • ద్రించెఁబ్రజయు॥

గీ॥ ధర్మపీడన మితిమీరె • ధరణియందు
కరుణఁబాసిరి సంఘాధి • కారులెల్ల
సత్యమూలేదు సామాన్య • జనమునందు
నవపశుత్వంబుఁజెందె మా • నవజగంబు॥

గీ॥ ప్రజలకాదర్శజీవులై • వరలివారి
జీవపరిణామసీమకుఁ • జేర్చుకర్త
లాత్మకుత్తేజమునుఁ గూర్చు • నట్టివారుఁ
గానరాకుండిరకట మా • కర్మమేమొ॥

మ॥ చనరేమున్న ధరాతలేశులు హరి • శ్చంద్రుండు, రాముండు, నా
జనకుండా నలుఁడా మహాత్ములుధరన్ • శాసించిలోకుల్ భళీ,
యన నారా యటులుంపగావలదె • ధర్మాసక్తి రాజుల్ ప్రజన్
మని, భద్రంబుగనుండఁజూచుటయె పామ్మారాజ ధర్మంబగున్॥

ఉ॥ ఎన్నఁడుఁగాని భూపతుల • హీనకృపారసముల్కఁగా బ్రజన్
బన్నగజూచి ప్రోతురని • పన్నులొసంగ దరంబె కానియా
పన్నుఁద్రోచురీతి వ్యయ • పర్చుటధర్మమె యేరికైననుం
జన్నుఁ సనూలుసేయుట • లెపాలకలక్షణ మానెయొ్యొడన్॥

గీ॥ వ్యయమునెవరైనఁగాని రా • బడిసిఁజూచి
చేసికొందురు గాని ని • శ్చింతమా ప్ర
భుత్వములు ఋణంబుసేతు రె • వ్వారు నదేమొ
అకట సంసారిలక్షణం • బాకటిలేదు ॥

గీ॥ ప్రజలబాధ్యతగాంచని • భవ్యులార!
కామధేనువుమాఁజన్మ • కాశ్యపియిది
పాలుచాలఁగ దొరకు న • భ్యంతరంబు
లేదు పిండుకొనుఁడయా • లేగలేద్వ ॥

చ॥ కడుపున కేస్చెయొందఱొయ • కాలమున స్మరణింపఁగట్టగా
నుడుపులులేక యొందఱొ"య • "హా"యని ఘోషిలు
చుండవేడినం
బెడచెవిఁబెట్టిదుర్వ్యయము • పెట్టుటలాపఁగలేము పామ్మయే
ద్వారమునకైన మాకుమిక • డైనస్వాతంత్రిత లేకపోయెగా॥

గీ॥ ఆత్మగృహమునఁగాని క • ట్టాస్వతంత్రి
మింతలేదామె నైననో • రెత్తరాదు
చేయిపడిపోయెఁ జెప్పిగో • సిగ్గుసిగ్గు
"చనునె యిది" మీకటన్న దో • సంబుతల్లీ॥

శా॥ పరాజ్యంబుఁనగాని, యెన్నఁడున్నఁగానీ • దొంగలన్, ద్రో
హులన్
దారుల్ గొట్టెడువారి, జూదరుల,బుం • డాఖోరులం జైలులో

చేరం జేతురుగాని, యోగుల, గళా శ్రీమంతులన్, ప్రాజ్ఞులన్
సారాచారుల జైలులో నిడుటలే • నాడైన విన్నారమే ||

చ॥ సకలకలా సమన్వితులు • శస్త్రమహాధిషణా ధురంధరుల్
సుకములబాసి యాజయిలు • లో నెటుగుందుచునున్న వారలో
అకట ప్రభుత్వమొక్క వ్యవ • హారపుటంగడిగాక యద్ది రా
జకుల విశుద్ధవర్తన ప్ర • శస్తవిలోపము కల్గదేయిటన్ ।

గీ॥ భో నిరంకుశతీవ్ర ప్ర • భుత్వమామ
దంత్య సందేశమాలింపు • మమ్మనీకు
మేలుకలుగును రిపులము మేముగాము
పశుబలారాధనంబొందు • పసలుమమ్మ ॥

సీ॥ ఆయుధహీనులీ • యర్భకులుఁగు్రలై
వత్తురాయన్న భా • వంబు వలదు ।
మారణయంత్రి సా • మాగ్రియున్నదికదా
భయమేటన్న గ • ర్వంబువలదు ।
కలతలఁబ్రజలలోఁ • గలిగించినామగా
యిఁక నేమటంచు నూ • హింపవలదు,
సైనికవర్గంబు • చాలఁగాఁగలదు గా
యన్నట్టియా యడి యాసవలదు ।

గీ॥ అఖిల విఘ్నాటవిచ్ఛేద • నాద్భుతావ
వద్య సంపూర్ణశక్తి ప్ర • భావరంగ
దుపనిషద్విత్ప్రకాశ మ • హోన్నతార్య
ధర్మశక్తి నెదర్ప నీ • తరముకాదు ॥

నవయుగారంభము.

గీ॥ అది నవయుగబాలార్కుఁ • డుదయమయ్యె
ధర్మసాధకులాకట ర • థంబునడుపు
రజ్జువుల లాఁగుచున్నారు • లావుమీరయ
ధర్మనమొనర్పుడీముద్దు • తమ్ములార !

మ॥ అది సత్యాగ్రహ పర్ణశాలయది శాం • త్యారామ రాజంబయే
మిది? స్వారాజ్య మహారథంబా రథనే• మీఘూర్ణణధ్వానమ
య్యదె యాహా ! యసహాయయోగముఖ కళ్యాణామరానోకహం
బదిగో ! భారతధర్మశక్తి బహుళో • ద్యస్ఫూర్తి గన్పట్టెడున్॥

మ॥ అవనీభాగము క్రుంగగానదె స్వారా • జ్య స్యందనంబెక్కివ
చ్చె విశుద్ధాత్ముఁడు గాంధిదేవుడు "సమ • స్తతేజగత్కారణా
య ! విశుద్ధాయ ! స్వతంత్రబుద్ధి బల వి • ద్యా దాన రూపాయ ! స
త్కవినాథాయ !" యటంచుఁ బాడరె యఘ • గ్రాహంబులందోలరే ॥

మ॥ నవజీవామృత పానభాగ్యమనహా • నగ్రాహతీక్ష్ణోగ్రదం
ష్ట్రి విషాగ్నింబడు పీడమానుఁగద వి • శ్వత్రాణ పారీణుఁడా
భువనాధారుని సేనఁ జేరభయమూ • పుణ్యవ్రతారంభసం
భవదీరాత్మ గిరోన్నిగుంభన మెల • ర్పఁ దండుతోఁ జేరుడీ

క॥ రండో సోదరులారా
ఖండనముననెందు రక్త • పాతములేకన్
ఖండింపఁగ సత్యాగ్రహ
చండాస్త్రముతో నిరంకు • శత్వము నొకటన్ ।

సీ॥ ప్రబలప్రవాహ రూ • పమున విదేశ భూ
ములఁబట్టు లక్ష్మిని • నిలుపువఱకు ।
గాఢోగ్రగర్వాంధ • కారభూయిష్టమౌ
పశుబలాధిక్యంబుఁ • బాపువఱకు ।
ధర్మదేవతకు నా • ధారంబుఁజూపించి
పృథ్వి సత్యమునిల్వఁ • బెట్టువఱకు ।
గరళంబునైనను • లలితామృతముసేయు
ప్రేమరాజ్యమును స్థాపించువఱకు ।

గీ॥ శస్త్ర నిరుపమనిరవద్య • శాంతప్రకృతి
ధర్మరణలబ్ధ నిర్నిరో • ధస్వతంత్ర
లక్ష్మి చేకూరువఱకు మే • లా? విరక్తి
భావమూనుట మనకు నో • భరతపుత్ర!

చ॥ జననియు జన్మభూమియును • స్వర్గసమంబులటంచునొచకే
జనుఁడభిమానమిూగి యని • శంబుఁబరాశయ జీవియౌచు న
త్యనుపమ దేశభక్తి విడ • నాడి సతంబునధర్మసేవ నం
బొనరుచు నాయభాగ్యునకు • నున్నవెపుట్టఁగ వెండియుం
గతుల్.

గీ॥ రావుసాహెబుబిరుదు గో • రంగనేటి
కమ్మప్రాణంబులొకటఁ దీ • యంగనేల ?
వరదివాను బహదూరు • బిరుదుఁగోరి
యచటవిందేల ? యిట దివాలాయదేల ?


గీ. లజ్జఁబడకుడి సోదరు • లార! కవులొ
సంగు గౌరవబిరుదముల్ • సారహీన
ములుఁజూడీ! దేశగానంబ • మోఘమాత్మ
దేశసేవకబిరుదమె • దివ్యమహహా!

ఉ. కోచయు లేదు నువ్యోఘన • కోవిదు లేకద యార్యులింకఁగా
ర్యాచరణంబు దేశవిష • యంబను నింకనుపేక్షసేయు వాఁ
డీ చతురబ్ధివేష్టితమ • హీతలధాత్రికి భారమాలదు సా
రాచలమా? నదీనదము • లా? యివియేవియుఁగావు
భారముల్ ॥

గీ. దేశ దేశంబులును భార • తీయులన్న
"భీష్మ" "భళి"యంచు నుతులఁగా • వించునటులఁ
జేయునదనిదే దాని నా • ర్జింపుఁడయ్య
పేరుప్రాపీక భారత • వీరులార!

గీ. ఆర్యజనులార! వ్యర్థ ప్రి • యాసలేల?
బుద్ధి దాస్యంబుపూర్తిగఁ • బోవలయును
స్వేచ్ఛయందునె కలదభి • వృద్ధి బల్క స్వ
తంత్రముఁను బొందితినరుఁ డు • ద్ధతినిమీఱు ॥

చ. అనఘులఁ గన్నతల్లి విను • పానులకిమ్మగు నాశ్రమంబు పా
వన శుభ భావరాజులకు • స్వర్గము పౌరుష తేజకీర్తి జృం
భణముల నాట్యశాలజన • మాన్యచరిత్రుల జన్మభూమిమా
జననియటంచు లోకమునఁ • జాటఁగ సోదరులార రండయా ॥



తరుణోపాయము.

సీ॥ రాట్నవేలుఁ పుటమ్మ • లకును స్వాగతమిచ్చి
మరలనుదయ్యాలఁ • దరుమవలయు ।
హస్తకళామార్గణా • లి కాశ్రయమిచ్చి
యంత్రాసుకులసాగ • నంపవలయు
ధర్మదేవతకు స • త్కారంబుఁ గావించి
కుటిలభావలఁ బారఁ • గొట్టవలయు
పరిధితసద్భావ కో • రక రాజిఁ గ్రహియించి
దుష్కంటకంబులఁ • ద్రుంపవలయు ॥

గీ॥ సకలభారతకళలు ప్ర • శస్తశక్తి
దనరఁ గాఁ జేసి మన “ఆర్ష • ధర్మ” మునకు
నభయహస్తమొసంగి ప • రావలంబ
నాది వ్యాఘ్రఘూర్ణిఁ బట్టి మ • ట్టాడవలయు.

సీ॥ గ్రామ గ్రామంబునఁ • “కాంగ్రెసు కమిటీల”
స్థాపించరయ్య యా • శ్చర్యమునను
గాంధిమహాత్ముని • “ఖద్దరు” మంత్రంబు
మననంబుసేయుఁడీ • మహితగతిని
గౌరవబిరుదముల్ • గలవారు నేఁటనే
పౌరుషంబున్నచో • వదలవలెను
సర్కారు నౌకరీ • చాలహేయమటంచు
దలఁచి యుద్యోగముల్ • విడువవలెను.

గీ॥ దాస్యబుద్ధినిపెంచు వి • ద్యలనువీడి
బాలకుల్ శాంతిసైనిక • వర్గమందు
జేరి 'అసహాయయోగ సం • సిద్ధి' కొరకు
జాల ధైర్యంబుతో సేవ • సలుపవలయు

సీ॥ సత్యాగ్రహాశ్రమ స్థాపనంబెల్లచో
గావింపవలెను ము • ఖ్యముగ మనము
భోగదాస్యంబు ని • ర్మూలంబుగావింప
వలెను జితేంద్రియ • త్వంబునుంది
యువవతురుమ్మ శైత్రి • స్తన పాన్యజాతి భే
దము స్వప్నమున నైన • దలపరాదు
మద్యపానని షేధ • మహోంత్యోద్యమము గొప్ప
వ్రతముగానొని పాటు • బడవలయును.

గీ॥ మనమహాత్ములు చూపిన • మార్గమున నె
చనుచు మనయుద్యమంబును • శత్రుపూర్ణ
లలిత నిర్దుష్ట ధన్యస్వ • రాజ్యలక్ష్మి
మనకుఁ జేకూరువరకును • మానరాదు ॥

సీ॥ అన్నమో రామచం • ద్రా!యంచు విలపించి
యలసెడు వారిఁగా • గాపాడరయ్య!
ఆరామహీనులై • యటు నటు నల్లాడు
ననదల తయాతోడ • నరయరయ్య!
ఇటునటుఁ జనలేని • వృద్ధుల కేదెని
జీవనోపాధిస్పృ • ష్టించరయ్య!
ఈనాడు సంఘంబు • నెల్లస్వార్థత్యాగ
మొనరింపఁగాఁజేసి • యొప్పరయ్య

గీ॥ ఉన్నతాదర్శములఁ గల్గి • యుండువారె
ఉజ్జ్వలపదంబు గాంచెద • రుర్విఁగాన
రంతిదేవుని వలెనెవ్వ • రర్థముఁద్యజించి
ధర్మసంస్థాపనార్థంబు • తనరెదయ్య॥

గీ॥ ప్రేమతత్వము భూజీవ • హృదయమునను
జీర్ణమైయున్న నేగాని • నిర్నిరోధ
దివ్యజగదున్నతియుఁ గల్గు • తెరవులేదు
సర్వభూతంబులను ప్రేమ • సాకరయ్య॥

గీ॥ ఎందఱో రత్నములు చెఱ • కేగినేడు
మాతృదేశార్థమై నిజ • మాన,ప్రాణ,
బల, ధన, సుఖంబులను సమ • ర్పణముఁజేసి
యుండు మర్యాదె సుఖగతి • నుండమనకు॥

సీ॥ విజితాత్ముఁడైన శ్రీ • లజపతరాయుండు
బందిగంబునఁ గడుఁ • గుందుచుండ।
నాభోగి నెహ్రూ ప్రేమ • హాశయుండును మహా
త్యాగియై చెరసాలఁ • దగిలియుండ।
నాగస్భశ్రీమంతుఁ • డాదేశబంధు శ్రీ
దాసుగారును చెరఁ దగిలియుండ।
ఘనదేశభక్తుండు • మనకొండ వెంకట
టప్పయ గారు చెఱఁగప్ప • వడుచునుండ॥


గీ॥ మనమహాత్ముండు శ్రీగాంధి • ఘనుఁడు మనకుఁ
గానుచెరసాలలోఁజింత • బూనియుండ
ప్రాంచిదసహాయ మోగ • నిర్మాణకార్య
మినుమడించిన స్వాధార్మి • కేచ్ఛబూని॥
ప్రబలి సాధింపవలదెభా • రతకుమార॥

ధైర్యకవచము.

చ॥ కణకణలాడు నిప్పులను • గాంచి తటాలున ప్రాణభీతిచే
వెనుకకు బోకనాథు వెను • వెంటనె స్వర్గము జేరగా చితా
గ్నిని రహిం దూకినట్టి జన • నీ రుధిరంబది జీవధారణం
బానరిచి మా శరీరముల • నున్నది దుష్కరమేమి మాకహా.

చ॥ అనుపమ దేశభక్తి విడ • నాడము గల్గెను రాజదండనం
బునకును భీతిలేక వసిం • పోయితిమహా " ఉరికంబ "
మెక్కని
ల్చిన మగధీర సింహముల • చిక్కని నెత్తురు జీవధారణం
బానరిచి మా శరీరముల • నున్నది దుర్భరమేమి మాకహా॥

చ॥ వరుడు రణంబునం దెగిన • వార్తను విన్న మహాగ్రహం
బునం
గురుతర కార్యదీక్షనసి • గొంచు బిరా నరణాంగణంబునం
దురికిన వీరమాతలను • హోజ్వలశక్తియె రక్తరేకు మా
శరయుగ నెట్టియాపదలు • నైనను వచ్చిన మాకు లక్ష్యమే॥



స్వాగతము.

మ॥ అదిస్వారాజ్య మహాతరంగిణి త్రితో • త్కైకప్రవపూజ్యంబు,
భక్తిదయా ధర్మతరంగ జృంభితమువి • జ్ఞేయంబునున్ సత్యశాం
తదరీ భాసుర మార్య ఘట్టమటనే • "ధన్యోస్మి" ధన్యోస్మి
పుణ్యద! ముక్తిప్రద యంచుఁ దద్ఘనధు నీ • స్నానంబు గావింపరే !!

గీ॥ పతితసంపూర్ణ భారత • వర్షమాభి
రానరావన్మ ఘోర దు • ర్భరనితాంత
దుఃఖదారిద్ర్య పీడనఁ • దొలఁగఁజేయుఁ
గలుషహారము స్వారాజ్య గం • గాభవాని॥

సీ॥ వేద దేవతలార! • వేంచేయరేమీకుఁ
గాణాచియగు మాయార్య • ధాని యిద్ది
హస్తకళకాంత • లార! రారేమీకు
సంతసమిడు నాట్య • శాలయిద్ది
సర్వజగన్మత • సారస్వతములార
కూడి రారమ్మ మీ • కూటమిద్ది
ధర్మదేవతలార • దయసేయరేమీకు
దివ్యమగు కల్యాణ • తీర్థమిద్ది

గీ॥ సర్వప్రాశస్త్యన భారత • శస్తకీర్తి
దాయకములైన ఆర్య వి • ద్యలను గొనుచు
తరలిరారయ్య దైవ తో • త్రంసులార
స్వాగతంబిచ్చె నేడు మా • జన్మభూమి॥

ప్రతిజ్ఞ.

సీ॥ ప్రజల యిష్టానుసా • రము భార్యనటవికిఁ
బంపిన శ్రీరామ • భద్రునాడు
అఖిల ప్రపంచర • హస్యవేదము గీత
లొసఁగిన శ్రీకృష్ణ • యోగినాడు
సత్యవాక్పాలనో • త్సాహియై ధరమును
విప్రున కిచ్చిన • హరిశ్చంద్రునాడు
ప్రజలకుఁ జనకుఁడై • భద్రుఁడై కాశ్యపి
శాసించినట్టి యా • జనకునాడు

గీ॥ అనుభవించిన స్వర్గసౌ • ఖ్యములఁ గూర్చి
ధరణి సంపూర్ణ సర్వతో • ధన్యరాజ్య
సింహపీఠి నిన్నుం బ్రతి • ష్ఠింపఁగలము.
శాంతివహియింపుమమ్మ! ఓ! జన్మభూమి!

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః

గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాః సు
ఖినోభవంతు కాలేవర్షతు పర్జన్యః పృథివీసస్యశాలినీ!
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః॥

సర్వేజనాఃసుఖినోభవంతు

ఓం తత్సత్.

శుద్ధపత్రము

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
౧	౧	ఆథ్యాత్మికళా	ఆధ్యాత్మికకళా
౩	౧౨	ప్రజలు	బ్రిజలు
౪	౧౩	కొంచిన	నోంచిన
౪	౧౫	మోహా	తోహా
౫	౩	శస్త్ర	శస్త
౫	౧౬	తావవద్య	తానవద్య
౬	౧	అది	అదిగో
౬	౪	ధర్మ	దర్మ
౬	౧౪	మాను	మాన్వు
౧౩	౧౪	శస్త్ర	శస్త
౧౩	౧౫	వారిఁగాగా	వారి గా
౧౪	౧౨	యుంపు	యుంగప
౧౭	౧	త్రితోకైక	త్రిలోకైక
౧౭	౨	జృంభితమ	జృంభితము.

[illegible]

[illegible]

[illegible] ...	0.1.6
[illegible] ...	0.3.0
[illegible] .	0.1.0
[illegible] . .	0.1.0
[illegible] ([illegible])	0.2.0
[illegible] ..	0.2.0
[illegible] } [illegible]	0.1.6
[illegible] ([illegible])	0.1.0
[illegible]	0.1.0
[illegible]	0 [illegible] 0

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

10294